# Bhimalapuram.co.in
# ఉచిత పరికరములు

## 1 ఇతర రూపములు

ఆంగ్లము తెలుగు

## 2 ఉచిత పరికరములు

ఇంచుమించు అన్ని రంగములకు నాణ్యమైన గొప్ప వనరులు (software) - ఉచితముగ(free software) దొరకుచున్నవి. ఈ పరికరములు వ్యాపార రీత్యా విక్రయించబడు పరికరము(proprietory software)లకు ఏరీతిగ చూసినను తీసిపోవు. కొన్ని కోణములలో చూచిన ఇవి వ్యాపార రీత్యా విక్రయింపబడు పరికరముల కంటే మెరుగైనవి. వీటిని అంతర్జాలము (internet) నుండి దిగుమతి చేసుకొని అమర్చుకొన గలము.

ఉచిత పరికరముల కైన ప్రాధాన స్థావరములు:: gnuDOTorg, linuxDOTorg, tucowsDOTcom, fsfDOTorg, freshmeatDOTnet మఱియు sourceforgeDOTnet. పరికరములు కల్పించిన వారి స్థావరములు ఉదా|| vlc- videolanDOTorg, Open Office- openofficeDOTorg, xz zip- tukaaniDOTorg, ogg/ogv- theoraDOTorg, లైనక్స్‌వారి- ఫెడోరా, ఉబుంటు, క్నోపిక్స్, డెబీన్, సూసే, స్లాక్స్, పప్పి లైనక్స్ వంటి స్థావరములు.

వ్యవస్థ(Operating system):తాత్కాలికముగ/ఆకస్మికముగ వాడ తలచిన: - లైవ్‌సీడి వాడ వలెను. ఉన్న వ్యవస్థ operating system/hard diskలు ప్రభావితము చేయబడవు. విశిష్టమైన లైవ్‌సీడిలలో పప్పి లైనక్స్ ఒకటి. ఇందు అన్ని రంగమునకైన పరికరములున్నవి. చాల వేగముగ పనులను నెరవేర్చు సామర్థ్యము వున్నది. చేసిన పనులను - USB drive/CD/DVD/external hard diskలో బదిల పర్చుకొన గలరు. పూర్తి వివరములకు విటికై వచ్చు టిప్పణులను చూడగలరు. స్లాక్స్ - మరొక విశిష్టమైన లైవ్‌సీడి . దిగుమతి చేసే సమయమునందే కావలసిన packageలను అమర్చుకొన వచ్చును. ప్రత్యేకమైన అవసరములకు wwwDOTlivecdlistDOTcomన దొరకు పట్టిక నుండి ఎన్ను కొన గలరు.

## 3 శాస్వతముగ లైనక్స్ వాడు కొనుట:

ప్రత్యేకముగ లైనక్స్ మాత్రమే లేక ఎంఎస్‌విండోస్/బీఎస్‌డీ/యునిక్స్‌లతో సహచారిగ అమర్చుకొన గలరు. ఎంఎస్‌విండోస్‌నకు దొరకు పరికరములన్నింటికి అదే తీరున (చాల వరకు వాటి కంటే మెరుగైన తీరున) ఫలితములిచ్చు వనరులు లైనక్స్‌నకు కూడ దొరకుచున్నవి. వీటి మూల సూత్రములు(sourcecode)| లభించుటవలన అవసరమైన చోట కావలసిన సవరణలు, మార్పులు చేసుకొన వచ్చును. సుదీర్ఘమైన టిప్పణులు , అంతర్జాలము దారా అవసరమైనప్పుడు దోహదము/సలహాలు దొరకుట చే లైనక్స్ అన్ని విదముల విశిష్టమైనoperating systemముగ పరిగణింప పడుచున్నది. అన్ని రంగములకు - క్రీడలు, సంగీతము, చిత్రములు, చలన చిత్రములు, అంతర్జాల వ్యవహారములు, వివిద కార్యాలయములకు కావలసిన సదుపాయములు, ముద్రణ - మొదలగు అన్ని విషయములకు సరైనది. వివిద రకములైన లైనక్స్‌ల పట్టిక ఇక్కడ ఇవ్వబడినది.

ముఖ్యమైన ఆదేశముల పట్టికను చూడ గలరు. చాల వరకు ఈ అదేశములు ఎంఎస్‌విండోస్‌లోని అదేశములతో పోలికలు కలిగి యుండును. కనుక లైనక్స్ వాతావరణమున పని చేయుట చాల సులభము.

లైనక్స్‌న సెడ్, ఆక్, లైనక్స్ పరికరములు, టార్, ఆక్యులర్, ఇమేజ్ మాజిక్/జింప్ వంటి విశిష్టమైన వసతులు , సంక్షిపపరచుటకు/క్లుప్తపరచుటకు, బదిలపరచుటకు,గణాంకము(database)లతో వ్యవహరించుటకు విశిష్టమైన వసతులు ఉన్నవి.

పరికరములు(Packages): చాల వరకు అన్ని రంగములకు సంబంధించిన పరికరములు system - సీడి/దీవీడిలలో/లైనక్స్‌తో దొరకును. అదనముగ - లేక ఇటీవలవిడుదలైన రూపము కావలసినచో అంతర్జాలమునుండి దిగుమతి చేసుకొన వచ్చును . వీటి పట్టిక ఇక్కడ ఇవ్వబడినది.

లైనక్స్ పని తీరును మెరుగు పరచూటకు చాల పధ్ధతులున్నవి. వీటి పట్టిక ఇక్కడ ఇవ్వబడినవి.

ఫ్రీబీఎస్‌డీ: లైనక్స్‌నకు వర్తించు ఆదేశములు, చిట్కాలు ఫ్రీబీఎస్‌డీ నకు వర్తించును. దీనికి కావలసిన పరికరములు- వనరులు- freebsdDOTorgన లభించును.

తెలుగులో లైనక్స్: లైనక్స్‌తో తెలుగులోను కావలసిన పనులు చేసుకొనవచ్చును. పూర్తి వివరణ ఈ వ్యాసమున ఈ వ్యాసమున ఇవ్వబడినది.

లైనక్స్ - రకములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

లైనక్స్ - ఆదేశములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

లైనక్స్ - సూచనలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

## 4 వెనక్కి

ప్రవేశము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

పరిచయము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

స్తోత్రములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

కీర్తనలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

మరిచినవంటకములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

దొరకని పుస్తకములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

సామెతలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

జానపదకళలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

క్షేత్రములు ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

శ్రవణానందము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

ఆంగ్లముతో తెలుగు లిపి ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు